నేడు ఈద్ ఉల్ ఫితర్

ఈద్గాల్లో ప్రార్థనలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-అనంతపురం

ముస్లిములు నెల రోజుల పాటు చేపట్టిన ఉపవాస దీక్షలు ముగిశాయి. శుక్రవారం రాత్రి నెలవంక కన్పించడంతో శనివారం నాడు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగ నిర్వహించుకునేలా మత పెద్దలు నిర్ణయించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లనూ పూర్తి చేశారు. శనివారం నాడు అన్ని ప్రాంతాల్లోనూ ముస్లిములు రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోనున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసుకునేందుకు ఈద్గాలను ప్రభుత్వం, ముస్లిం మతపెద్దల ఆధ్వర్యంలో ఇప్పటికే సిద్ధం చేశారు. ఎండలు అధికంగా ఉన్నందున ఉదయం 9 గంటలలోపు ప్రార్థనలు ముగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అనంతపురం నగరంలోని ఈద్గాతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మసీదులు, ఈద్గా మైదానాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు జరగనున్నాయి. ప్రార్థనల అనంతరం మసీదు మౌలానాలు, పెద్దలు పవిత్ర రంజాన్ విశిష్టతను తెలియజేస్తారు. ముస్లిం సోదరులకు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు.

సెల్ఫీ ఛాలెంజ్..!

- ◆ కాక రేపుతున్న నేతల సవాళ్లు
- ◆ ఆగిన అభివృద్ధి పనుల వద్ద సెల్ఫీలు దిగుతున్న టిడిపి నేతలు
- ◆ నాలుగేళ్లలో ముందుకు కదలని పనులపై చర్చ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు సమయం ముంచుకొస్తున్న కొద్దీ అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిల మధ్య మాటల యుద్ధమే కాకుండా సెల్ఫీ ఛాలెంజ్‌లు పెరిగాయి. ఈ రెండింటితో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటలయుద్ధం కొనసాగుతోంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్ర సందర్భంగా ఆయా నియోజకవర్గంలో పర్యటించినప్పుడు కొన్ని సమస్యలపై సెల్ఫీ ఛాలెంజ్‌ల పేరుతో ఫొటోలు దిగి పెట్టారు. ఆయన పాదయాత్ర జిల్లాలో ముగిసిన తరువాత ఇప్పుడు జిల్లా తెలుగుదేశం నాయకులు కూడా అదే బాటలో పయనిస్తున్నారు. నాలుగేళ్లలో వైసిపి చేపట్టలేని పనులను ఎత్తి చూపుతూ ఆయా పనుల వద్దకెళ్లి సెల్ఫీలు దిగి పోటోలు పెడుతున్నారు. అదే సమయంలో వారు అధికారంలోనున్న సమయంలో 2014 నుంచి 2019 వరకు జరిగిన అభివృద్ధి లెక్కలను చెబుతున్నారు. ఇది రాజకీయ దుమారాన్ని రేపుతోంది. రాయదుర్గంలో గుమ్మగట్ట వద్ద సంక్షేమ వసతి భవన నిర్మాణం పూర్తవకపోవడాన్ని ఎత్తి చూపుతూ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు సెల్ఫీ దిగి పెట్టారు. అంతే కాకుండా ప్రతి సోమవారం ఒక సెల్ఫీ ఛాలెంజ్‌ను విరుసుతున్నట్టు చెబుతున్నారు. ఆయన హయంలో ఏమి చేపట్టార్న దానిపై వివరాలు వెల్లడిస్తున్నారు. దీనికి ప్రతిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రతి స్పందించారు. దీంతో ఇద్దరి మధ్య చోటు చేసుకున్న వివాదం తీవ్ర స్థాయిలోనే గురువారం చోటు చేసుకుంది. సవాళ్లు, ప్రతి సవాళ్ల మధ్య పోలీసులు జోక్యం చేసుకుని సర్ధిజెప్పారు. అదే సమయంలో అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి తమ హయంలో నిర్మంచ తలపెట్టిన టిడ్కో ఇళ్లు నాలుగేళ్లు అయినా పూర్తవకుండా ఉన్నాయంటూ ఆయన కూడా టిడ్కో ఇళ్ల వద్దకెళ్లి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. దీనికి అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కూడా ప్రతి స్పందించారు. వారి హయంలో గ్రూపు తగాదాలతోనే సరిపోయిందని, తాము అధికారంలోకి వచ్చాకనే అనంతపురం నగరంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెబుతున్నారు. ఇద్దరి మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. రాప్తాడులోనూ మాజీ మంత్రి పరిటాల సునీత శుక్రవారం నాడు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. జీడిపల్లి నుంచి పేరూరుకు ఎత్తిపోతల పథకాన్ని తమ హయంలో ప్రారంభించి 30 శాతం పూర్తి చేసినట్టు కాలువలను చూపించారు. ఒక్క రిజర్వాయర్ కాదు మూడు రిజరాయర్లు కడతామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక శంకుస్థాపనలు చేసారని గుర్తు చేశారు. అయితే అవి ఒక్కడుగు ముందుకు కదల్లేదని విమర్శలు చేశారు. అదే సమయంలో తమ హయంలో రామగిరి మండలంలో నిర్మించిన బాలికల వసతి గృహం ముందు నిలబడి సెల్ఫీ ఛాలెంజ్ అని పోటోలు పెట్టారు. ఇదే తరహాలో తాడిపత్రిలోనూ ఇసుక అక్రమాలు జరుగుతున్నాయని, వీటిని అడ్డుకుంటామిని జెసి.ప్రభాకర్‌రెడ్డి చెబుతుండగా, అడ్డుకుని చూడమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఛాలెంజ్ చేస్తున్నారు. వీరే కాకుండి ఇతర టిడిపి నాయకులు కూడా ఇదే తరహాలో తమ ప్రాంతంలో ఆగిపోయిన పనులకు సంబంధించి సెల్ఫీలు దిగి ఫోటోలు విడుదల చేస్తున్నారు. శింగనమల నియోజకవర్గం పరిధిలో గార్లదిన్నె మండల కేంద్రంలో ఆగిన ఇండోర్ స్టేడియం ముందు నిలబడి టూమెన్ కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఇలా అనేక చోట్ల టిడిపి నాయకులు ఆగిన అభివృద్ధి పనులను ఎత్తి చూపుతూ సెల్ఫీ ఛాలండెజ్‌లు విసురుతున్నారు.

గుత్తిలో ఆగిన టిడ్కో గృహాల వద్ద సెల్ఫీ దిగుతున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

వ్యవసాయ సలహామండలి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎమ్.గౌతమి

ఆర్‌బికెల్లో అందుబాటులో విత్తనాలు, ఎరువులు

జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి, కలెక్టర్ ఎమ్.గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలోని అన్ని ఆర్‌బికె కేంద్రాల్లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఎమ్.గౌతమి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ 2023 సంబంధించి ప్రతి ఆర్‌బికెలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడా కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు పంట రుణాలు అందించడానికి బ్యాంకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది కలిసి చర్యలు తీసుకోవాలన్నారు. పంటల ప్రణాళికలు చేసుకునే విధంగా రైతులలో అవగాహన కల్పించాలన్నారు. పంట నమోదును కూడా పక్కాగా నిర్వహించి మద్దతు ధరతో పంటల కొనుగోలు, నష్టపోయిన రైతులకు పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ అందేలా చూడాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో అధిక శాతం మంది రైతులు ఎండుమిరపను సాగు చేశారన్నారు. ఈ పంట నల్లతామర పురుగు వల్ల దెబ్బతినిందన్నారు. ఉద్యానవన శాఖ సిబ్బంది, శాస్త్రవేత్తలు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఆ రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతు భరోసా కేంద్రంలో ఎరువులు, సూక్ష్మధాతువులు, జిప్సం, పత్తి, మిరప, మొక్కజొన్న విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న పంటల బీమా నగుదును రైతు ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్రనాయక్‌తో పాటు జిల్లా స్థాయి వ్యవసాయ, అనుబంధ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆరిన ఇంటిదీపం

ప్రయివేటు స్కూల్ బస్సు కిందపడి చిన్నారి మృతి

మృతి చెందిన విహాన్(ఫైల్‌ఫొటో)

పాఠశాలకు వెళ్లిన బాలున్ని బస్సు రూపంలో మృత్యువు కబళించింది. తాను ప్రయాణించిన బస్సుకిందే పడి మృత్యుపాలయ్యాడు. పాఠశాలకు వెళ్లిన తమ కుమారుడు ఇంటికొస్తాడని కాచుకుకూర్చొన్న తల్లిదండ్రులకు కుమారుని మరణవార్త గుండెలు పగిలేలా చేసింది. కళ్లలోపెట్టుకుని అల్లాముద్దుగా పెంచుకుంటున్న కుమారుడి అకాల మరణంతో ఆ ఇంటిదీపం ఆరిపోయింది.

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామంలో ప్రయివేటు స్కూల్ బస్సు కింద పడి ఐదేళ్ల చిన్నారి మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... మండల పరిధిలోని చాపిరి గ్రామానికి చెందిన మధు, వాణిల కుమారుడు విహాన్(5) కళ్యాణదుర్గం సమీపంలోని జ్ఞానభారతి పాఠశాలలో 1వ తరగతి చదువుకుంటున్నాడు. ప్రతి రోజూ ఈ చిన్నారి బడికి అదే పాఠశాలకు చెందిన బస్సులో వెళ్తూవస్తుండేవాడు. ఇదే విధంగా శుక్రవారం బడికి వెళ్లాడు. బడి ముగించుకుని అదే బస్సులో సాయంత్రం గ్రామానికి వచ్చాడు. బస్సు దిగి ఇంటికి వెళ్తున్న సమయంలో డ్రైవర్ బస్సును వెనక్కు రివర్స్ చేశాడు. ఈ సమయంలో బస్సు వెనుక చక్రం కింద విహాన్ పడ్డాడు. బస్సు టైర్లు బాలుని మీద పోవడంతో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనతో ఒకకసారిగా ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుమారుని మృతి విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకుని గుండెలవసేలా రోధించారు. ప్రమాదానికి కారణం అయిన డ్రైవర్‌ను గ్రామస్తులు పోలీసులకు అప్పగించారు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం దుర్మార్గం

జీవో 52ను రద్దు చేయాల్సిందే..

కలెక్టరేట్ ఎదుట ఎఐబిఎస్ఎస్ ధర్నా..

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎఐబిఎస్ఎస్ నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఇప్పటికే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన బోయ, వాల్మీకి, బెంతో, ఒరియా కులాలను ఎస్టీ జాబితాలోకి మార్చాలని కేంద్రానికి సిఫారసు చేయడం దుర్మార్గమనీ ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ నేతలు అన్నారు. ఆయా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు వైసిపి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి పార్లమెంట్‌కు పంపించడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఎఐబిఎస్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐబిఎస్ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు సి.అశ్వర్థనాయక్, రాష్ట్ర నాయకులు బి.రంగానాయక్, ఎస్‌సి. బాలనాయక్, రంగ్లానాయక్, యువజన విభాగం అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు ప్రసాద్‌నాయక్ మాట్లాడుతూ గిరిజనులు దారిద్ర రేఖకు దిగువ నుంచి ఇప్పుడిప్పుడే అభివృద్ధి ఫలాలు అందుకుంటూ ముందుకొస్తున్న తరుణం లో ఎస్టీ జాబితాలోకి అన్నిరంగాల్లో అబి . వృద్ధి చెందిన వారిని చేర్చడం అన్యా యంగా ఉందన్నారు. స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ గిరిజన తండాలకు రోడ్లు, నీటి సదుపాయం, విద్యా, వైద్య సదుపాయాలు లేవన్నారు. ఎస్టీ జాబితాలోని 33 ఉప కులాలు రిజర్వేషన్ ఫలాలు అందిపుచ్చుకుని కొంతమంది మాత్రమే ఉద్యోగ అవకాశాలు పొంది మైదాన ప్రాంతాల్లో జీవిస్తున్నారని తెలిపారు. ఇప్పటికీ కేరళ, ముంబై, బెంగళూరు రాష్ట్రాల్లో చాలామంది గిరిజనులు భిక్షం ఎత్తుకుని, పాచిపనులు, కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా అభివృద్ధి చెందిన బోయ, వాల్మికి ఇతరులను చేర్చి గిరిజనులను మరింత వెనుకబాటుకు గురి చేయడమే అవుతుందన్నారు. తక్షణమే 52 జిఒను తక్షణమే రద్దు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ ఎమ్. గౌతమిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐబిఎస్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సుగుణబాయి, ప్రధాన కార్యదర్శి శివమణిబాయి, సుభ్యులు ఈశ్వరిబాయి, క్రిష్ణానాయక్, సేవాఘడ్ ట్రస్ట్ గురుమాల రాజేంద్ర ప్రసాద్, ఏఐబిఎస్ఎస్ జిల్లా కోశాధికారి నారాయణ స్వామినాయక్, నాయకులు గోవిందు నాయక్, రవినాయక్ పాల్గొన్నారు.

24న జై భారత్ సత్యాగ్రహ సభ

పిసిసి డెలిగేట్ సభ్యులు వడ్ల ఆంజనేయులు

పోస్టర్లను విడుదల చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ

విజయవాడలోని జింఖానా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 24న నిర్వహించనున్న జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలని పిసిసి డెలిగేట్ సభ్యులు వడ్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లా వద్ద మండల కన్వీనర్ ఇంద్రావతి ఓబులేసు ఆధ్వర్యంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయా విధానాలను నిరసిస్తూ విజయ వాడలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు రేగాటి చెన్నప్ప, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, డిసిసి నాయకులు అబ్బాస్, సోనియా సీను, అమర్నాథ్, ఎస్సీ సెల్ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు మురళి, తదితరులు పాల్గొన్నారు.

కొడిమి లేఅవుట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎమ్.గౌతమి

కొడిమి, ఆలమూరు లేఅవుట్ల సందర్శన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కలెక్టర్ ఎమ్.గౌతమి సోమవారం ఉదయం కొడిమి, ఆలమూరు లే అవుట్లను సందర్శించారు. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమానికి మే నెలలో నిర్వహించనున్న మెగా గహ ప్రవేశానికి ఆలమూరు లే అవుట్‌లో ఆర్సీ లెవెల్‌కు చేరుకున్న 406 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కూలీలను ఎక్కువగా సమీకరించి అనుకున్న సమయానికి లే అవుట్ ను సిద్ధం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కోడిమి లే అవుట్ లో బేస్ మెంట్ స్థాయిలో ఉన్న నిర్మాణాలను త్వరగా ఆర్సీ లెవెల్ కు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హౌసింగ్ పీడీ కేశవ నాయుడు, ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, హౌసింగ్ డీఈ కష్ణారావు, ఈఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

నాలుగేళ్లలో రూ.600 కోట్లతో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంత

ప్రజాశక్తి-అనంతపురం

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.600 కోట్లతో వివిధ పనుల చేపట్టి అనంతపురం నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. నగరంలోని లక్ష్మీనగర్‌లో రూ.25 కోట్ల ప్రత్యేక నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎంపి తలారి రంగయ్యతో కలిసి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ప్రత్యేక చొరవతో నగరానికి రూ.25 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో డివిజన్లలో రోడ్లు, బ్రిడ్జిలు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గుత్తి రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించామన్నారు. 14, 15 ఆర్థిక సంఘం నిధులతోపాటు జనరల్ ఫండ్స్‌తో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టామన్నారు. పంగల్ రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ వరకు నాలుగు లైన్ల రహదారి పనులు కూడా శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. తమ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అన్నారు. తాము టిడ్కో ఇళ్లను పూర్తి చేస్తుంటే టిడిపి నాయకులు మాత్రం సెల్ఫీలంటూ డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. నగరంలో ఇప్పటి వరకూ 23 వేల మందికి ఇంటి పట్టాలు అందజేశామని, వాటిలో ఇళ్ల నిర్మాణాలు కూడా కొనసాగుతున్నాయన్నారు. 2019 ఎన్నికలకు ఆరునెలల ముందు టిడ్కో పేరుతో టిడిపి నాయకులు, ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించి భూమిపూజకు మాత్రమే పరిమితం చేశారన్నారు. అయితే తాము అధికారంలోకి వచ్చాక పూర్తి చేస్తే.. ఇప్పుడు టిడిపి నాయకులు సెల్ఫీలు తీసుకుంటూ తమ హయాంలో నిర్మించామని చెప్పుకోవడం బాధాకరమన్నారు. ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ సీఎం జగన్, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో నగర పాలకవర్గం సహకారంతో రూ.600కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కేవలం నాలుగేళ్ల కాలంలో ఇంత పెద్ద ఎత్తున పనులు చేయడం చిన్న విషయం కాదన్నారు. ఈకార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం, కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-గార్లదిన్నె

మండల పరిధిలోని బుదేడు గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులతోపాటు పండ్ల తోటల పెంపకాన్ని ట్రైనీ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ ఆర్.కృష్ణానాయక్ శుక్రవారం పరిశీలించారు. ఇందులో భాగంగా పని దినాలెన్ని.. రోజు కూలి ఎంత పడుతోందనే విషయాలను ఉపాధి కూలీలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పండ్ల తోటల పెంపకంతో రైతుల జీవన ప్రమాణాలను పెంపొందించుటకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమితో ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలు గురించి ఆరాతీశారు. అనంతరం సిరివరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి శాఖల వారీగా ప్రజలకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న రైతు భరోసా కేంద్రం,హెల్త్ క్లినిక్ కేంద్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, విఆర్‌ఓ సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

బుదేడులో పండ్ల తోటను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ ఆర్.కృష్ణానాయక్

ఆమిద్యాలలో గడపగపకూ మనప్రభుత్వం

ఉరవకొండ : రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చాక అమలు చేశారన్నారు. ఇందులో భాగంగానే తాము ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the IIIrd Addl. Junior Civil Judge (Excise Court) : Ananthapuramu
O.S.No.361/2022
Between:
Canara Bank Rep.by its Authorized Officer, Manager and Authorised Officer, Canara Bank, Gondireddypalli Branch, Rapthadu Mandal, Ananthapuramu District. ...Plaintiff
And
Mallakalava Siva Reddy ...Defendant
NOTICE TO DEFENDANT
To,
Mallakalava Siva Reddy S/o Mallakaluva Ramachandra Reddy, R/at D.No.1-43, Bommaparthy Village, Rapthadu Mandal, Ananthapuramu Dist.
పై నెంబర్ దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం తేది:04-05-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
Chilamakuri Srinivasulu
Advocate
Anantapuramu, Cell:94901222008.

In the Court of the IInd Addl. Junior Civil Judge: Ananthapuramu
E.A.No.02/2022 E.P.139/2017 in O.S.No.124/2005
Between:
S.Niranjan babu ...Petitioner/D.Hr
And
K.Keshava REddy (Died by his L.Rs) Kummathi Savithri and others ...Respondants/J.Drs
NOTICE TO J.Dr No:2,3,4 and 6
J.Dr.2: Kummathi Savithri W/o Late K.Keshava Reddy.
J.Dr.3: Kummathi Lakshmi Narayana Reddy S/o Late K.Keshava Reddy.
J.Dr.4: S.Sarada W/o S.Sudhakar Reddy.
J.Dr.6: A.Radhika W/o A.Seshidhar Reddy.
All are R/at D.No.7-144, Prakash Road, Anantapuramu.
పై నెంబర్ కేసులో జె.డిఆర్‌ఎస్ అయిన మీ హాజరు నిమిత్తం తేది:28-04-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
N.P. Sreenivasulu, Advocate
Anantapuramu, Cell:9440753607.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (THE HON'BLE DISTRICT JUDGE): ANANTHAPURAMU
M.V.O.P.No.212/2022
Between:
Mala Ramu @ Jollu Ramu, S/o Jollu Anjaneyulu, age 22 years, D.No.1-662, Rudrampet, Anantapuramu. ...Petitioner
And
1.Subhas More S/o Maruthi
2.Tata AIG General Insurancce Cco.Ltd.,
3.Navanath Bharat mane S/o bharath sopan Mane ...Respondents
NOTICE
1.Subhas More, S/o Maruthi, D.No.54/375, Krushna Housing Society, NR Tulja Bhavani, Triveni Nagar Talwade, Talhaveli, Pune, Maharastra. Owner of tata double axel MH-46-AF-3390.
3.Navanath Bharat mane S/o Bharath sopan Mane, Bhoju Mane Wadi, Jwala road, Pane, Solapur, Maharastra, Driver of tata double axel MH-46-AF-3390. ...Respondents
Please take notice that the above claim petitioners filed the above O.P.No.212/22 against you and others for grant of compensation and the same is posted to 26-4-2023 for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court on 26-4-2023 at 10.30 a.m. in person or through an advocate with out fail. If you fail the matter will be decided exparte.
(By the order of the Court)
P.Kavitha, Advocate
Anantapuramu.

In the Court of the IInd Addl. Junior Civil Judge: Ananthapuramu
O.S.No.780/2020
Between:
Andhra Pragatjhi Grameena Bank, rep.by its Chief Manager, Main Branch, Anantapuram. ...Plaintiff
And
1.S.Sesha Sayana Reddy
2.S.Krishna Prasad ...Defendants
NOTICE TO DEFENDANT NO:1
To,
S.Sesha Sayana Reddy S/o S.Subba Reddy, D.No.6-1-722, Kovur Nagar, Anantapuramu Town.
పై దావా నందు వాది బ్యాంకుకు రావల్సిన బాకీ మొత్తము రాబట్టుకొనుటకై ప్రతివాదులు పైన దావా దాఖలు చేసియున్నారు. కావున మొదటి ప్రతివాది అయిన మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టు నందు తేది:11-05-2023 న హాజరు కావలయును. లేనియెడల మీ పరోక్షమున దావా తీర్మా తీర్మానించుదురని తెలుపడమైనది..
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:11-05-2023.
B.NAGALINGAM, M.A., B.L.
Advocate for Plaintiff
Anantapuramu, Cell:9440759948.

In the Court of the IInd Addl. Junior Civil Judge: Ananthapuramu
O.S.No.1243/2019
Between:
Andhra Pragatjhi Grameena Bank, rep.by its Senior Manager, Venugopal Nagar Branch, Anantapuram. ...Plaintiff
And
K.Siva Reddy ...Defendant
NOTICE TO DEFENDANT
To,
K.Siva Reddy S/o Narayana Reddy, Proprietor M/s. Siva Reddy, Jungle Wood Timber Depot, Gooty Road, Old Town, Anantapuramu, R/o D.No.17/840, Neeruganti Street, Anantapuramu Town.
పై దావా నందు వాది బ్యాంకుకు రావల్సిన బాకీ మొత్తము రాబట్టుకొనుటకై ప్రతివాది అయిన మీ పైన దావా దాఖలు చేసియున్నారు. కావున ప్రతివాది అయిన మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టు నందు తేది:08-05-2023 న హాజరు కావలయును. లేనియెడల మీ పరోక్షమున దావా తీర్మానించుదురని తెలుపడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 08-05-2023.
B.NAGALINGAM, M.A., B.L.
Advocate for Plaintiff
Anantapuramu, Cell:9440759948.

బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

ప్రచారభేరిలో వామపక్ష నాయకులు

ఉరవకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపుదామని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదలకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. ముఖ్యంగా నిత్యావసర సరుకులు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి పేదల నడ్డి విరుస్తోందన్నారు. దేశ అభివృద్ధి కన్నా బడా భూస్వాములు, పారిశ్రామికవేత్తల అభివృద్ధే ధ్యేయంగా కేంద్రం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, రైతుసంఘం నాయకులు సీనప్ప, నాగరాజు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, ఉరవకొండ, వజ్రకరూరు మండలాల కార్యదర్శులు తలారి మల్లికార్జున, సుల్తాన్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధార్థ, మహిళా సమాఖ్య నాయకులు వన్నూరమ్మ, నాగలక్ష్మి, సత్తెమ్మ, వామపక్షాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకుందామని వామపక్షాల నాయకులు పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14 నుంచి 30వ తేదీ వరకు చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్‌లో ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి విటి.రామాంజినేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సూరి, రైతుసంఘం మండల కార్యదర్శి జి.వెంకటచౌదరి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. మనందరి భవిష్యత్తు కోసం ప్రతి వ్యక్తీ గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా రాయలసీమ పట్ల అత్యంత నిర్లక్ష్యం చూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కె.నాగభూషణం, టి.పెద్దయ్య, పూలరంగడు, నాగమునేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నిరంకుశ విధానాలు, దేశ సమైక్యత, సమగ్రత, రాజ్యాంగ విలువల పరిరక్షణకు ప్రజలంతా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 25న జిల్లాకేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి, ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చిన్నప్పయాదవ్, మండల కార్యదర్శి టి.రామాంజినేయులు, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, మండల సహాయ కార్యదర్శులు మధుయాదవ్, ఓబుళపతి, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరులో పోస్టర్లను విడుదల చేస్తున్న వామపక్ష నాయకులు

కోర్టు రోడ్డు శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులతో అధ్యాపకులు

'శ్రీచైతన్య'లో గ్రాడ్యుయేషన్ వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక కోర్టు రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ చిన్నపిల్లలల్లో ఉత్సాహం, ఆసక్తి కలగాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమిష్టి కృషి ఉంటేనే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతమవుతాయన్నారు. తద్వారా పాఠశాల అభివృద్ధి కూడా సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబుస్సుం, డీన్లు రిషిబాల, అప్పలనాయుడు, అకాడమీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎఒ గోపాల్, ప్రైమరీ ఇన్‌ఛార్జి నీరజ భారతి, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి కరుణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే రుద్రంపేట బైపాస్‌లో ఉన్న ఏటీపీ 10వ బ్రాంచిలో గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ శ్రీదేవి, డీన్ సతీష్, ప్రైమరీ ఇన్‌ఛార్జి సరిత, ఎఒ విజయ్‌కృష్ణ, ఉపాధ్యాయురాలు శైలజ, చైతన్య, అమరావతి, ఝాన్సీ, డ్యాన్స్ మాస్టర్ విష్ణు, డ్రాయింగ్ మాస్టర్ మధుకర్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

గుత్తి : మున్సిపాలిటీ పరిధి లోని 22వ వార్డులో మృతుని కుటుంబానికి శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. వార్డుల నివాసముండే గోపాల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతునికి కుటుంబానికి వైఎస్‌ఆర్ బీమా పథకం కింద ప్రభుత్వం రూ.లక్ష బీమా మంజూరైంది. ఈనేపథ్యంలో తక్షణసాయం కింద రూ.10 వేలను కౌన్సిలర్ ఎం.సులోచన, సచివాలయ కన్వీనర్ ఎం.రంగస్వామి మృతుని భార్య మల్లేశ్వరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సంక్షేమ కార్యదర్శి గంగాధర్, శానిటరీ కార్యదర్శి సురేష్, వైసిపి నాయకుడు కంబయ్య, వాలంటీర్లు రాజా, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

'యువగళం'కు 'దేగల' సంఘీభావం

శింగనమల : కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు దేగల కృష్ణమూర్తి శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఇందులో భాగంగా పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వైవి.రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డితో కలిసి పాదయాత్రలో నడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. దీన్ని చూసి వైసిపి ప్రభుత్వం గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. యువగళం పాదయాత్రతో వైసిపి ఇంటికి వెళ్లడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

పాదయాత్రలో పాల్గొన్న దేగల కృష్ణమూర్తి

ఫయాజ్ ట్రస్టు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-తాడిపత్రి

పేదలకు ఫయాజ్ ట్రస్టు ద్వారా అందజేస్తున్న సేవలు అభినందనీయమనిడబ్ల్యుహెచ్ఒ ప్రతినిధి డేనియల్, వైద్యశాఖ అధికారిణి రామలక్ష్మి కొనియాడారు. శుక్రవారం పట్టణంలోనిపట్టణంలోని మౌలానా షాదీఖానాలో టీబీ వ్యాధిగ్రస్తులకు ఫయాజ్ బాషా ట్రస్టు ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫయాజ్‌బాషా తన ట్రస్టు ద్వారా పేదరికంతో అల్లాడుతున్న వారికి ఆర్థికసాయం అందజేస్తూ అండగా నిలబడటం సంతోషకరమన్నారు. ఫయాజ్ ట్రస్టు ఛైర్మన్ ఫయాజ్ బాషా మాట్లాడుతూ తనకున్న వాటిలో కొంతభాగం పేదలను ఆదుకునేందుకు ఖర్చు చేయాలన్న ఉద్దేశంతోనే ట్రస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అనంతరం ప్రతినెలా నిత్యావసర సరుకులు తీసుకుంటున్న టిబి వ్యాధిగ్రస్తులు థాంక్యూ ఫయాజ్ సార్ అంటూ కృతజ్ఞతలు తెలిపారు.

పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న ఫయాజ్ బాషా, వైద్యశాఖ అధికారులు

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం ఎస్‌ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ ఆధ్వర్యంలో శుక్రవారం బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం, దయ్యాలగుంటపల్లిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం మానవతా రక్తనిధి సంస్థ అధినేత తరిమెల అమర్నాథ్‌రెడ్డి మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు సాంబ, అభి, వందన, నిఖిత, ప్రత్యూష, సుష్మ, జ్ఞానేశ్వర్, కార్తికేయ, అశోక్, బాలు, రమ్య, స్రవంతి, అఖిల, శివ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : మండలంలోని బూదగవి గ్రామంలో ఉరవకొండ మహాత్మ ప్రయివేట్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఉరవకొండ మహాత్మ ప్రయివేట్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు బూదగవి గ్రామాన్ని దత్తత తీసుకుని వివిధ అంశాలపై ప్రజలను అవగాహన కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా స్వచ్ఛభారత్, కోవిడ్ జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, చెట్లు నాటే కార్యక్రమాలతో పాటు అనేక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బసవరాజు, ఎఒ కెకె.ప్రసాద్, కరస్పాండెంట్ షాజాహాన్, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ ఇషాక్‌అహ్మద్, సత్యనారాయణ, కళాశాల సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం మండలంలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

బూదగవిలో శ్రమదానం చేస్తున్న విద్యార్థినులు

ఈద్గా మైదానంలో పరిశుభ్రత పనులు

ఉరవకొండ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిములు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకునేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పరిశుభ్రత పనులు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం ఈద్గాకు వెళ్లే దారి, పిచ్చి మొక్కలు, కంప చెట్లను తొలగించారు. దీంతో సర్పంచి లలిత, ఇఒ గౌస్‌కు ముస్లిములు కృతజ్ఞతలు చేశారు.

ముళ్ల కంపలను తొలగిస్తున్న దృశ్యం

'స్పందించు'కు గేట్స్ కళాశాల విరాళం

ప్రజాశక్తి-గుత్తి

గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీటీ సంస్థకు ఆర్థికసాయం చేశారు. ఆర్డీటీ సంస్థ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ జయంతిని పురస్కరించుకుని ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచూ ఫెర్రర్ 'స్పందించు.. సాయమందించు' కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం కళాశాలలో ఏర్పాటు చేసిన హుండీకి విశేష స్పందన లభించింది. విద్యార్థులు దాదాపు రూ.20 వేలు హుండీలో జమ చేశారు. ఆ సొమ్మును ఆర్డీటీ సంస్థ ప్రతినిధులకు గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వీకే.పద్మావతమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ గజ్జల రఘునాథ్‌రెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటీ ప్రతినిధులకు విరాళం అందజేస్తున్న గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల బృందం

ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు, ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిములు రంజాన్ మాసమంతా కఠిన ఉపవాస దీక్షలు, ఐదు పూటల నమాజు చేసుకుని అల్లాను ఆరాధించారన్నారు. అలాంటి వారికి ఆ అల్లా శుభాశీస్సులు అందజేయాలని ఆకాక్షంఇచారు. అలాగే రంజాన్ పర్వదినాన్ని బంధువులు, మిత్రులు, ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా మా కక్షీదారుడయిన కదిరి దేవరపల్లి తిరుపాలప్ప తండ్రి: కదిరి దేవరపల్లి అంజినప్ప, డోర్‌నెం.6/198-1, భైరవనగర్, 3వ క్రాస్, అనంతపురం టౌను అనువారు తనకు హక్కు అనుభవం గల షెడ్యూలు దాఖలా ఆస్తిని బ్యాంకులో వుంచి ఋణమునకు పొందవలెనని అనుకున్నారు. అయితే కదిరి దేవరపల్లి తిరుపాలప్ప అనువారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు పత్రము డాక్యుమెంటు నెం.13036/2006, తేది:11-09-2006 బోనాల అఫ్తాబ్ తండ్రి: బోనాల అక్బర్ సాహెబ్, డోర్‌నెం.6-2-898, రామనగర్, అనంతపురం గార్ల పేరుతో వున్న ఒరిజినల్ పత్రము అనంతపురం టౌను ఆర్.టి.ఓ ఆఫీసు రోడ్డు, జిరాక్స్ సెంటర్ దగ్గర పోగొట్టుకొన్నాని సదరి విషయము అనంతపురం పోలీసు స్టేషను నందు ఫిర్యాదు చేసి వారి నుంచి ఒక సర్టిఫికెట్ MLDO12300311154 పొంది వున్నారని కావున ప్రస్తుతం తనవద్ద ఒరిజినల్ లింకు పత్రం యొక్క నకలు మాత్రమే వున్నవని తెలిపియున్నారు. కావున ఎవరైనన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి ఎలాంటి విక్రయములు, తకరార్లు కానీ, ఆయకాలు కానీ వున్నచో ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల లోపల నాకు తెలుపుగోరుచున్నాను. పై తెలిపిన కదిరి దేవరపల్లి తిరుపాలప్ప గారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు నకలు పత్రమును ఏదైన బ్యాంకు నందు డిపాజిట్ చేసి ఋణమును పొందుదురని తెల్పడమైనది.

షెడ్యూలు:

అనంతపురం రి॥డి॥ అనంతపురం సబ్॥డి॥కి చేరిన అనంతపురం గ్రామ పొలం అనంతపురం రూరల్ పంచాయతీ ఏరియాలోని ఆస్తి వివరం:
బాబు వివరం: సర్కారు ఖుష్కి, సర్వే నెం:329, ఎ.సి. 11-43 పైకి ఎ.సి.0.05, హెచ్.యస్.0.020, ప్లాటునెం.107. **చెక్కుబంది:** తూర్పు:రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: ప్లాటు నెం.108, ఉత్తరం: ప్లాటు నెం.129. కొలతలు:తూర్పు-పడమర: 56 అ॥ లేక 17.07 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 39 అ॥ లేక 11.89 మీటర్లు.

ఎ.సురేష్‌కుమార్, అడ్వకేటు, అనంతపురం, సెల్: 9440204098.

విద్యా, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలి

ఉరవకొండ : రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ మూడేళ్ల వసతి, విద్యాదీవెన మొత్తాలను వెంటనే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి జమ చేయాలని తెలుగు నాడు విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు బి.రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వంలో ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ మంజూరు చేసేదని గుర్తు చేశారు. అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంబిఎ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసివేసిందన్నారు. అంతేగాకుండా విదేశీ విద్యను పూర్తిగా తీసివేసి విదేశీ విద్య చదువుకునే విద్యార్థులకు తీరని అన్యాయం చేశారన్నారు. జగన్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న విద్యా, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నేరాలు ఘోరాలు

భార్యను కడతేర్చిన భర్త

హత్యకు గురైన నారాయణమ్మ, భర్త ఓబుళరెడ్డి

తాడిపత్రి రూరల్ : భార్యను రోకలిబండతో కొట్టి హత్య చేసిన ఘటన మండల పరిధిలోని వెలమకూరు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని వెలమకురు గ్రామానికి ఓబుళరెడ్డి, నారాయణమ్మ (75) దంపతులు గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉండటంతో ఇద్దరికీ పెళ్లిళ్లు చేశారు. దీంతో భార్యాభర్తలు కాపురం ఉండేవారు. ఈనేపథ్యంలో కొంతకాలంగా ఓబులరెడ్డి ఆరోగ్య పరిస్థితి సరిగా లేక బాధపడుతున్నాడు ఆ క్రమంలో భార్య నారాయణమ్మతో గొడవ పడుతూ ఉండేవాడు. ఇందులో భాగంగానే శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో గొడవ పడి ఇంట్లోని రోకలిబండతో తలపై గట్టిగా కొట్టి హత్య చేశాడు. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి ఓబుళరెడ్డిని అరెస్టు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

గుత్తి : జీఆర్పీ స్టేషన్ పరిధిలోని చెరువు తండా వద్ద శుక్రవారం ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కర్నూలు జిల్లా తుగ్గలి మండలం చిదరగుట్ట గ్రామానికి చెందిన శంకర్‌నాయక్ (42) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమణించిన స్థానికులు జీఆర్‌పి పోలీసులకు సమాచారం అందజేయడంతో జీఆర్పీ ఎస్ఐ నాగప్ప, కానిస్టేబుల్ వాసు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గుత్తి ప్రభుత్వాసుపత్రి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మృతిచెందిన శంకర్‌నాయక్

కృత్రిమ గర్భధారణపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ పశువైద్యాధికారి సుధాకర్

పశువుల కృత్రిమ గర్భధారణపై అవగాహన

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో పశుకృత్రిమ గర్భధారణపై అనంతపురానికి చెందిన పశు వైద్యాధికారి పివి సుధాకర్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ చేయడం వల్ల 95శాతం ఆడదుడలు, ఐదుశాతం మొగదూడలు జన్మించే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం దూడలకు క్యాల్షియం, నట్టల నివారణ మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాల్ పశువైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి, పశువైద్యసిబ్బంది బసవరాజు, రాజప్ప, రవి, వైసిపి కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచి కోటేశ్వర్‌రెడ్డి, కత్తి ప్రసాద్‌రెడ్డి, రాజ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలో సరస్వతిపూజ

యాడికి : మండల కేంద్రంలోని 3వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సరస్వతి పూజను ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుశీలబాయి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. మంచి ప్రవర్తన కలిగి పాఠశాల, తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు నబిరసూల్, వెంకటరామిరెడ్డి, నల్లపరెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కదరంపల్లిలో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని కదరంపల్లిలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరై ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు అందుతున్న పథకాలపై ఆరాతీశారు. ముఖ్యంగా సిఎం జగన్ మూడేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ మూడు రకాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఎంపిడిఒ కొండయ్య, తహశీల్దార్ మారుతి, వైసిపి నాయకులు కదరంపల్లి బాబులు, పంచాయతీ కార్యదర్శి కొల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కరపత్రం అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగిఉండాలి

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు

ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ముస్లిముల శ్మాశాన వాటిక, కాంపౌండ్ నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. అనంతరం కనక దాసు కళ్యాణ మండపం ఫ్లోరింగ్‌కు భూమిపూజ చేశారు. తర్వాత మసీదు బిలాలే ఆధ్వర్యంలో పేదముస్లిములకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ముస్లిములు కూడా సంతోషంగా పండుగ జరుపుకోవాలన్న ఉద్దేశంతో రంజాన్ తోఫా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయం ఛైర్మన్ దుబ్బ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి హేమలత, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఛైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీకి ఏర్పాట్లు

అనంతపురం : రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని మండలాల్లోని ముస్లిం, దూదేకుల సోదరుల కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీకి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా అనంతపురం రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న రజాక్ ఫంక్షన్ హాల్‌లో సరుకుల ప్యాకింగ్ పనులు చేస్తున్నారు. ఈ పనులను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి శుక్రవారం స్వయంగా పరిశీలించారు. త్వరగా పూర్తి చేసి అన్ని మండలాలకు పంపించాలని సూచించారు. ప్యాకింగ్ పూర్తయిన సరుకులను కనగానపల్లి, రామగిరి, చెన్నైకొత్తపల్లి మండలాలకు పంపించారు. మధ్యాహ్నం నుంచి ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాలకు పంపిణీ చేయాలని సూచించారు.

ఆత్మకూరులో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ

ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండు : జెఎన్‌టియు రిజిస్ట్రార్

ప్రజాశక్తి-అనంతపురం

డిప్లొమా ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని అందుకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని జెఎన్‌టియు రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిదర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవాన్ని ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యను అభ్యసించే విద్యార్థులు సబ్జెక్టులపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రామసుబ్బయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.